సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేదీ: 30/11/2021**

## ది మరాఠా సహకారి బ్యాంక్ లిమిటెడ్, ముంబై - బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949, సెక్షన్ 56 తో కలిపి సెక్షన్ 35 A క్రింద నిర్దేశాలు - కాలపరిమితి పొడిగింపు

భారతీయ రిజర్వు బ్యాంకు, ఆగష్టు 31, 2016 నాటి ఆదేశం DCBS.CO.BSD-I.No.D-4/12.22.141/2016-17 ప్రకారం ది మరాఠా సహకారి బ్యాంక్ లిమిటెడ్, ముంబై, ఆగష్టు 31, 2016 పనివేళలు ముగింపు నుండి నిర్దేశాల క్రింద ఉంచబడింది. అట్టి నిర్దేశాల కాలపరిమితిని సమయానుసారంగా పొడిగిస్తూ, చివరిగా నవంబర్ 30, 2021 వరకు చెల్లుబాటు అయ్యేలా పొడిగించడమైనది.

2. బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 లోని సెక్షన్ 56 తో కలిపి, సబ్ సెక్షన్ (1), సెక్షన్ 35A క్రింద భారతీయ రిజర్వు బ్యాంకుకు ఇచ్చిన అధికారాలను వినియోగించుకొని, సమీక్షకు లోబడి పొడిగింపబడిన అట్టి నిర్దేశాలు, నవంబర్ 29, 2021 నాటి DOR.MON/D-49/12.22.140/2021-22 ఆదేశానుసారం, సమీక్షకు లోబడి, ఫిబ్రవరి 28, 2022 వరకు బ్యాంక్‌కి వర్తిస్తాయని ప్రజలకు తెలియజేయడమైనది.

3. పై నిర్దేశాల ఇతర నియమ నిబంధనలలో ఎట్టి మార్పులు ఉండవు. నిర్దేశాల పొడిగింపును తెలిపే నవంబర్ 29, 2021 నాటి ఆదేశం

యొక్క ప్రతి, ప్రజా వీక్షణార్థం బ్యాంక్ ప్రాంగణంలో ప్రదర్శించబడినది.

4. భారతీయ రిజర్వు బ్యాంకు ద్వారా పొడిగించబడిన/మార్పుచేయబడిన ఫై నిర్దేశాలను, బ్యాంక్ యొక్క ఆర్థిక స్థితిలో మెరుగుదలగా భారతీయ రిజర్వు బ్యాంకు సంతృప్తి పడినట్లుగా అన్వయించుకోరాదు.

**(యోగేష్ దయాళ్)**

**పత్రికా ప్రకటన: 2021-2022/1282** చీఫ్ జనరల్ మేనేజర్